## అమ్మవారి ఆలయాలను దర్శించుకున్న మేడా

రాజంపేట,అక్టోబర్ 13,ప్రభాతవవార్త :



రాజంపేట పట్టణంలో దసరా విజయదశమి సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి పట్టణంలోని సాదు కామాక్షమ్మ చౌడేశ్వరి దేవి లాంటి పలు ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయల కమిటీ సభ్యులు ఆయనను మేళ తాళాలతో ఘనంగా దేవాళయాల్లోనికి ఆహ్వానించి ప్రత్యేకంగా అమ్మవారికి పూజలు చేయించారు. అనంతరం ఆయనకు శాలవులు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంమలో రాయలసీమ టీచర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ ఆది శేషా రెడ్డి, ఆలయ కమిటీ పెద్దలు ఉప్పు రామచంద్రయ్య, తెలుగు యువత నాయకులు ఆలయ ధర్మకర్తలు తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగంపేట కట్ట పుట్టాలమ్మ దేవతకు ఘనంగా పూజలు

ఓబులవారిపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలోని మంగంపేట అగ్రహారంలో కొలువుదీరిన కట్టా పుట్టాలమ్మ దేవతకు విజయదశమి పండగ పురస్కరించుకొని శని, ఆదివారాల్లో దసరా పండగ సందర్భంగా వేల సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మంగంపేట గ్రామస్థులు కూటమి నాయకులు కల్లా చలపతి వారి కుటుంబ సవమేతంగా అలాగే పోకూరి సుబ్రమణ్యం బ్రదర్స్ పోకూరి మురళీ, హనుమకొండ చంద్రమోహన్, గునిపాటి చిన్నరాయుడు, గుల్ల శ్రీధర్, కౌలూరి రమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి రవి, సిద్దారెడ్డి, సీఎంఆర్ నారాయణరెడ్డి, వెంకట సుబ్బయ్య తదితర నాయకులు పార్టీలకు అతీతంగా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామ పెద్దలు, వందల సంఖ్యలో ప్రజలు పూజల్లో పాల్గొన్నారు.

## మంగంపేటలో ఆర్ఎస్ఎస్ శాఖ ప్రారంభం

ఓబులవారిపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గత 99 సంవత్సరాల నుంచి దేశ ప్రజల్లో క్రమశిక్షణ దేశభక్తిని పెంపొందింపజేస్తూ జాతి సమైక్యత కు హిందూ సంఘటనకు విశేష కృషి చేస్తూ శతవసంతంలోకి అడిగిడుతున్న చరిత్రాత్మక శుభ సందర్బాన విజయదశమి పర్వదినాన మంగంపేటలో కేశవ్‌శాఖ పేరుతో ఆర్ఎస్ఎస్ శాఖను ప్రారంభించడం జరిగింది. క్రమశిక్షణ, సమయపాలన, వ్యక్తిత్వ వికాసం ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా స్వయం సేవకులు ధర్మాన్ని రక్షించడంలో దేశాన్ని మరియు దేశ ప్రజలను రక్షించడంలో ప్రథమ స్థానంలో ఉండేలా తీర్చిదిద్దేలా ఆర్ఎస్ఎస్ శాఖ దేశానికి ఉపయోగపడుతుందని ఆర్ఎస్ఎస్ ప్రముఖులు చంద్రశేఖర్, సుబ్రమణ్యంరాజు, శివయ్య, శ్రీనివాసులు, శరత్‌బాబు, వీహెచ్‌పీ ప్రముఖులు వెంకటరెడ్డి, మల్లికార్జున, శ్రీధర్‌లు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శాఖలో మంగంపేట నుంచి స్వయం సేవకులు రామసుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ధనుంజయ, హరికృష్ణ, హరిబాబు, కోటేశ్వరరావు, అంకయ్య, సురేంద్ర, కరుణాకర్, శివకుమార్, నాగేంద్ర, వెంకటేష్, యుగదీప్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా సందర్భంగా కిటకిటలాడిన ఆలయాలు

తంబళ్లపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని ఆలయాలు శనివారం దసరా పండగ సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండలో శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి శివాలయం, కోసువారిపల్లెలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయం, కుక్కరాజుపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, తంబళ్లపల్లెలోని శ్రీసాయిబాబా ఆలయం, కోదండరామాలయం, సోమేశ్వరాలయం తదితర ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సంబంధిత ఆలయాల అర్చకులు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాలలో కీర్తనలు, భజనలు, కోలాటాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## వైభవంగా శ్రీపరదేశస్వామి తిరునాళ్ల ఉత్సవం..

చిట్వేలి, అక్టోబరు 13, ప్రభాతవార్త:



చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో శ్రీ పరదేశ స్వామి తిరునాళ్ల మహోత్సవం ఆదివారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. సంబంధిత గ్రామంలో జీవ సమాధి పొందిన పరదేశ స్వామికి గ్రామస్థులు అనాదిగా ఆలయాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఏటా విజయదశమితో మొదలై మరుసటి రోజు వరకు భక్తిశ్రద్ధలతో తిరునాళ్ల ఉత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. స్వామి వారి ఊరేగింపు, జంతుబలులు, పార్వేట ఉత్సవం ఈ తిరునాళ్లలో ప్రధాన ఘట్టాలు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వసంవతోత్సవంతో ముగిసిన దసరా ఉత్సవాలు

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిఆలయంలో పది రోజులుగా దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం అమ్మవారిని పురవీధుల గుండాఊరేగింపుగా డప్పు, వాయిద్యాలు, మేళ తాళాలతో, బాణాసంచా పేలుస్తూ పిల్లలు, మహిళలు పెద్దలు వసంతోత్సవంలో రంగులు చల్లుకుంటూ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అలాగే రాత్రికి అమ్మవారికి పాన్పుసేవ నిర్వహించినట్లుఅమ్మవారిశాల అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి, యువజన అధ్యక్షులు యాదాళ్ల వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పబ్బతి నాగేశ్వరరావు, కోశాధికారి ఎస్. నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, బి.సురేంద్ర, మాకం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రసాద వినియోగంతో ముగిసిన దసరా ఉత్సవాలు

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :



జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గత 10 రోజులుగా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఆదివారం మహా ప్రసాద వినియోగంతో ఘనంగా ముగిసినట్లు దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. శనివారం విజయదశమి సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, జగన్మాత ఈశ్వరిదేవి అమ్మవారు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా పురవీధుల గుండా బద్వేలు రోడ్డులోని జమ్మిచెట్టు వద్ద శమి పూజోత్సవం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి, ఈశ్వరీదేవి మఠంలో ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొదటగా పూర్వపు మఠాధిపతి పెద్ద కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి పూజ నిర్వహించారు. అలాగే ఈశ్వరిదేవి మఠంలో మఠాధిపతి వీరశివకుమార్ స్వాముల వారు పూజ నిర్వహించారు.

## చూపులేని వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ట్రస్ట్ లక్ష్యం

పీలేరు, అక్టోబరు 13 ప్రభాతవార్తః



కంటి చూపు లేని వారి జీవితాల్లో వెలుగులు నింపడమే చాగణం లలితమ్మ భాస్కర రావు మెమోరియల్ ట్రస్టు లక్ష్యమని మేనేజింగ్ ట్రస్టు చాగణం గౌరీ శంకర్, సీఈఓ సీతారామనాయుడు తెలిపారు. ప్రతి నెలా మూడవ ఆదివారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం పీలేరు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్యశిబిరానికి పీలేరు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమాఉ 120 మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వీరిలో 18 మందిని కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేసి తిరుపతి ఆరబిందో హాస్పిటల్‌కి తీసుకెళ్లారని చెప్పారు. వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయించి తిరిగి పీలేరుకు తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే 15 మందికి కంటి అద్దాలు , 40 మందికి మందులు, ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్టు ఏఈ కష్ణగల్లా, అరవిందో నేత్రాలయం సిబ్బంది జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీసత్యమ్మ తల్లి ఊరేగింపు

పీలేరు, అక్టోబరు 13 ప్రభాతవార్తః



మహిమాన్వితమైన శ్రీసత్యమ్మ తల్లి ఆలయంలో మొదటిసారిగా దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని 11 మందితో కూడిన ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, అమర్నాథరెడ్డి, కోశాధికారి ప్రభాకర్‌రెడ్డి, చక్రపాణి సర్పంచి గుర్రప్ప, సత్యనారాయణరెడ్డి, రెడ్డిశేఖర్, హరి, రమేష్, అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరపాలని సంకల్పంతో నిర్ణయించుకున్నారు. ఉత్సవాలకు నాంది ప్రస్తావన జరిగి అనర్వచనీయమైన భక్తి విశ్వాసాలతో అక్టోబర్ మూడు నుంచి 12 వరకు అమ్మవారి ఉత్సవాలకు కమిటీ సభ్యులు సత్యమ్మ తల్లి ఉత్సవాలను ప్రారంభించాలని సంకల్పించాం ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఏదుష్ట శక్తులు మీ మీద పడకుండా మీ చల్లని చూపులతో కమిటీ సభ్యులమైన మా ద్వారా చేపించుకోవడానికి శక్తి సామర్థ్యాలు ప్రసాదించి మిమ్మల్ని నమ్ముకున్న భక్తులచే ఆలయ కమిటీ అభివద్ధికి ఇతోదికంగా విరాళాలు సేవలులో పాల్గొని మంచి మనసును ప్రసాదించు తల్లి అని త్రికరణ శుద్ధిగా ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకరనలు అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, శనివారం శ్రీరాజరాజేశ్వరిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చి భక్తులు కోరుకున్న కోరికలు తీర్చారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారి సన్నిదానంలో తమ సేవా నిరతిని భక్తిని చాటుకున్నారు. శరన్నవరాత్రులు సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆశాదిల రంగం మధ్య ఊరేగింపు సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ఈసంబరాన్ని వీక్షించటానికి ఆహ్వానం పలికినట్లు జరిగింది. ఊరేగింపు కార్యక్రమం అమ్మవారి పుట్టినిల్లు అయిన ఎత్తివారిపల్లె గ్రామస్తులు సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరి అలంకరణలో ఊరేగింపు సందర్భంగా జయరాంరెడ్డి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ కావించారు. నిమ్మనపల్లెకి చెందిన రమేష్ అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. అయ్యప్పమాల ధరించిన అయ్యప్ప భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు ఆశీర్వాదాలు పొందారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. పీలేరుకు చెందిన ఉపాధ్యాయురాలు కళ్యాణి రూ.50వేలు, వారి బంధువులు రూ.20వేలు ఆలయ అభివద్ధికి విరాళంగా ఇచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలో నిర్వహించడానికి సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్తులకు విరాళ దాలతకు అమ్మవారి భక్తులకు మీడియా వారికి అందరికి పేరుపేరునా జాతర సందర్భంగా గ్రామ మండలం రాష్ట్రం దేశ విదేశాల నుంచి ఆలయానికి విచ్చేసిన అతిధులకు ముఖ్యులకు పులి సత్యనారాయణరెడ్డి దన్యవాదాలు తెలిపారు.

## శ్రీసత్యమ్మ తల్లి సేవలో ప్రభాకర్‌రెడ్డి దంపతులు

పీలేరు, అక్టోబరు 13 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలోని గండబోయినపల్లెలో వెలసిన శ్రీసత్యమ్మతల్లి అమ్మవారిని విజయదశమి పర్వదినం సందర్భంగా దివిటి మాసపత్రిక సంపాదకులు ఎం. ప్రభాకర్‌రెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీఛైర్మన్ పులి సత్యనారాయణరెడ్డి కమిటీ సభ్యులతో కలిసి ప్రభాకర్‌రెడ్డి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దంపతులను దుశ్శాలువతో సత్కరించారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఇక్కడకు విచ్చేసిన పాత్రికేయులను ఘనంగా తస్కరించారు. ఈ సందర్భంగా సత్యమ్మతల్లి విశిష్టతను దశదిశలా వ్యాప్తి చేయడంలో జర్నలిస్టులు సహకరిస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవరాత్రి ఉత్సవాలలో పాత్రికేయుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాత్రికేయులు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతి అభివద్ధి ఐక్యవేదిక ప్రధాన ఆశయం

పీలేరు,అక్టోబరు 13 ప్రభాతవార్తః



ఉమ్మడి చిత్తూరు జిల్లా మాలమహానాడు ఐక్యవేదిక కార్యవర్గ సమావేశం వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామం కోటపల్లె నందు బోదగుంటి శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన పిదప నాయకులు మాలల సమస్యలపై వారి హక్కుల సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడం జరిగింది. భూమి లేని దళిత నిరుపేద కూలీలకు భూపంపిణీ ద్వారా భూమిని కేటాయించాలని దళితులపై జరుగుతున్న లైంగిక దాడులు భౌతిక దాడులను అరికట్టాలని సమావేశానికి హాజరైన నాయకులు భవిష్యత్తులో ఈఅంశాలపై పోరాటం ప్రారంభించబోతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లెకి చెందిన విశ్రాంత బ్యాంకు మేనేజరు ముని వెంకటప్ప అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈకార్యక్రమంలో నారాయణ, రామాంజులు, రమేష్‌బాబు, రెడ్డెమ్మ, వెంకటేశ్వరమ్మ, పార్వతి వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

పీలేరు, అక్టోబరు 13ప్రభాతవార్తః



ఆర్టీసీ ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కొంతమంది పీలేరు డిపోకు చెందిన ఆర్టీసీ ఉద్యోగులు తెదేపాజాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి కి విన్నవించారు. ఆయన స్వగ్రామం నగిరిపల్లెలో పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంయూ, ఎంప్లాయిస్ యూనియన్ రెండు సంఘాలు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనందున పీలేరు డిపోకు చెందిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు , టీఎన్‌టీయూసీ అనుబంధ సంఘం కార్మిక పరిషత్ ఉద్యోగ సంఘాలకు న్యాయం జరగలేదని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కషిచేస్తానని హామీ ఇవ్వడంతో ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డిపో అధ్యక్షులు ఎస్ఎం వలి, కార్యదర్శి సురేంద్ర, ఎవి. రమణ, ఈశ్వరయ్య, రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవల గంగమ్మతల్లికి వెండి కిరీటం వితరణ

పీలేరు, అక్టోబరు 13 ప్రభాతవార్తః



మండలంలోని తలపుల పంచాయతీలో వెలసిన ఉలవల గంగమ్మ తల్లికి పట్టణంలోని కడప మార్గంకు చెందిన రెడ్డెమ్మ, సురేంద్రరెడ్డి దంపతులు వెండి కిరీటం వితరణ చేశారు. విజయదశమి సందర్భంగా శనివారం అమ్మవారికి వెండి కిరీటం బహుకరించారు. ఆలయ ఛైర్మన్‌లు మల్లికార్జున నాయుడు, వెంకటరమణనాయుడు, సాగర్ రెడ్డిలకు అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, ఉదయ్‌లు పాల్గొన్నారు.

## 8మంది పేకాటరాయుళ్లు అరెస్టు

పీలేరు, అక్టోబరు 13 ప్రభాతవార్తః



ఎనిమిదిమంది పేకాట రాయుళ్లను అరెస్టుచేసినట్లు ఎస్సై బాలకష్ణ తెలిపారు. వివరాలు మండలంలోని ముదుపులవేముల పంచాయతీ కాణావడ్డిపల్లె సమీపంలో పేకాట ఆడుతుండగా పోలీసులు దాడిచేశారు. ఈసందర్భంగా 8మందిని అరెస్టుచేసి వారి వద్ద నుంచి రూ10,850నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## శిల్పారామంలో దసరా ఉత్సవాలు..

కడప కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:

దసర పండగ సందర్భంగా కడప శిల్పారామంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి పి. శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపై మిస్బా మూవీ సహకారంతో కమలాపురానికి చెందిన ఆర్కే డ్యాన్స్ అకాడమీ బృందం పల్లె జానపదం, నృత్య ప్రదర్శనలు చేశారు. కడప నగరవాసులు మహిళలు, పిల్లలు, పెద్దలు ఈ దసరా ఉత్సవాలలో పెద్దఎత్తున పాల్గొన్నారు.



## పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను సత్కరించిన మైనార్టీ నాయకులు

బద్వేలు అర్బన్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):





విజయదశమిని పురస్కరించుకుని ఆర్యవైశ్య వర్తకసంఘం అద్యక్షులు కేవి.సుబ్బారావు, గౌరవాధ్యక్షులు పీవీఎన్.ప్రసాద్, సత్యటౌన్‌షిప్ అధినేత సముద్రాల సుబ్బారావు, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్‌సెక్రటరీ కనమర్లపూటి ప్రసాద్, నంది అవార్డు గ్రహీత, వైవీయూ ఈసి.మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ముచ్చర్లసత్యనారాయణ, పత్తి సురేష్‌బాబు, వడ్లపూటి నాగభూషణం, సగళా సురేష్‌బాబు, చీదళ్ల వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను మైనార్టీ నాయకులు సత్తార్, 13వ వార్డు కౌన్సిలర్ హసన్, కేవి. రసూల్, హబీ సలీం మౌలానా, ఖాజాగౌస్, కరిముల్లా, లెక్చరర్ రియాజ్, నియాముద్దిన్‌తో పాటు పలువురు మైనార్టీలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అత్యంత పెద్ద పండుగ అయిన దసరా పండును అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి పలువురు పాల్గొన్నారు.

## రెండు వాహనాలను దగ్ధం చేసిన దుండగులు

బద్వేలు, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):

పట్టణ పరిధిలోని వెంకటయ్యనగర్‌లో నివాసముంటున్న తలకట్ల వెంకటేశ్వర్లు, తలకట్ల మహేష్ అనే వ్యక్తులకు చెందిన టీవీఎస్, హోండా షైన్ మోటారు వాహనాలకు శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారు. బైక్ పేలిన శబ్దం రావడంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడి బయటకువచ్చి చూడగా అక్కడ తమ వాహనాలు కాలుతుండడం చూసి నిశ్చేష్టులయ్యారు. బద్వేలు చరిత్రలో ఇలా ఒకేసారి రెండు వాహనాలను దగ్ధం చేయడం ఎక్కడా జరగలేదని, ఓ ప్రైవేటు షాపులో గుమాస్తాలుగా పనిచేసుకుంటూ జీవనం గడిపే తమ వాహనాలను ఇలా ఎందుకు కాల్చివేశారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇది కావాలని చేసిన పనా లేక ఆకతాయిలా పనా అనేది తేలాల్సి ఉంది. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పొలాల్లో పురుగు నివారణకు సూచనలు ఇచ్చిన అధికారులు

సిద్దవటం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



సిద్దవటం మండలం టక్కోలు రైతు సేవా కేంద్రం పరిధిలోని భాగ్యలక్ష్మి అనే మహిళా రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన ఏటీఎం (ఎనీ టైన్ మనీ) మోడల్‌ను వ్యవసాయ శాఖ సిబ్బంది శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ రైతులు ప్రతి రోజు పొలాలను గమనిస్తూ సంరక్షణ చర్యలు సకాలంలో తీసుకోవాలని ఆయన రైతులకు తెలిపారు. నిమ్మచెట్లకు సిట్రస్, బట్టర్‌ఫ్లై అనే పురుగు పంట పొలాల్లో నివారించుటకు క్లోరటం ట్ర నిలిప్రోలు అనే పురుగు మందును లీటరు నీటిని 0.3 మి.లీటరు చొప్పున పిచికారి చేయాలని ఆయన అన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్ కొరకు ప్రాథమిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ఆకుల వంశీ, ఫణీంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అటవీ చట్టాలపై ప్రజలకు అవగాహన

సిద్దవటం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



అటవీశాఖ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అటవీశాఖ సిబ్బంది పల్లె బాట పట్టారు. అటవీ ప్రాంతంనుంచి కొండ సంపద తరలిపోకుండా అటవీ క్షేత్రాధికారి కళావతి పర్యవేక్షణలో అణువణువునా రాత్రింబవళ్లు సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తున్న విషయం విధితమే. శుక్రవారం మండలపరిధిలోని పలు గ్రామాల్లోని ప్రజలకు అటవీశాఖ చట్టాలపై అవగాహన కల్పించారు. కళావతి మాట్లాడుతూ వన్యప్రాణుల వేట, ఎర్రచందనం అక్రమ రవాణాలను అడ్డుకోవడంలో అటవీశాఖకు సహకరించాలని ఆ ప్రాంత ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్‌బీవో పెంచలరెడ్డి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రేణుక ఎల్లమాంబ అమ్మవారి గ్రామోత్సవం

సిద్దవటం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



సిద్దవటం మండలం మాచుపల్లె గ్రామంలో వెలసిన శ్రీరేణుక ఎల్లమాంబ మూల విరాట్ విగ్రహాన్ని శరన్నవరాత్రి ఉత్సవాల్లో దసరా పండగ పర్వదినాన శనివారం రాత్రి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. అమ్మవారి మూల విరాట్ విగ్రహాన్ని దేవస్థానం నుంచి భాజా భజంత్రీలతో గ్రామంలో పురవీధిలో గ్రామోత్సవంగా తీసుకెళ్లి అమ్మవారి పుట్టినిల్లు అయిన ఉక్కాయపల్లె గ్రామానికి తీసుకెళ్లారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.

## పాప చదువు కోసం పోరాటం..

కడప కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:



పాప చదువు కోసం పోరాడే పొట్టేలు సినిమా అన్ని వర్గాలను ఆకర్షిస్తోందని సినిమా హీరో యువ చంద్రకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం సినిమా ప్రచారంలో భాగంగా కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో సినిమా సాగుతుందని ఇది ఆడబిడ్డ చదువు కోసం తండ్రి పడే కష్టాల నేపథ్యంలో సినిమా ఉంటుందన్నారు. అనన్య నాగళ్ల హీరోయిన్‌గా తాను హీరోగా నటిస్తున్నామన్నారు. నాకు తొలి సినిమా, డైరెక్టర్ సాహిత్మతుకూరుకు రెండో సినిమా పొట్టేలు అని అన్నారు. ఈనెల 25వ తేదీన రెండు రాష్ట్రాల్లో సుమారు 265 థియేటర్లలో ప్రదర్శితమవుతుందన్నారు. శేఖర్ చంద్ర ఆరు పాటలకు సంగీతం సమకూర్చారన్నారు. కడప జిల్లా ప్రజలు సినిమాను ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం సినిమా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆంజనేయ ధ్వజప్రతిష్ట మహోత్సవం

రామాపురం, అక్టోబరు 13, ప్రభాతవార్త:

మండలంలోని నీలకంఠపేటలో మూడు శతాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన శ్రీ రామాంజనేయస్వామి పురాతన ఆలయం ఇటీవల గ్రామస్థులు సమిష్టి కృషి వల్ల యువ నాయకుడు రావు సుబ్బారెడ్డి చొరవతో ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి అప్పటి రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి దేవాదాయశాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగింది. ఈ ఆలయంలో పంచలోహ హనుమ ఉత్సవమూర్తి ధ్వజశిఖర ప్రతిష్ట ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఆంజనేయ స్వామి మూల ఉత్సవ మూర్తులకు అభిషేకాలు హోమాలు, మంగళహారతి తీర్థ ప్రసాదాలు నిర్వహించడం జరుగుతుంది. బుధవారం ఉదయం శాంతి పూజ, శిఖర యంత్ర ప్రతిష్ట నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారం

రాయచోటి, అక్టోబరు 13, ప్రభాతవార్త:

మండలంలోని మట్లి గ్రామ పంచాయతీలో నెలకొన్న నీటి సమస్యను ఆదివారం పంచాయతీలోని అసాదివవాండ్లపల్లెలో తీవ్ర నీటి ఎద్దడి ఉండడంతో సర్పంచ్ సోమరపు నాగార్జునచారి తాగునీటి సమస్య లేకుండా చేశారు. మట్లి గ్రామాన్ని ప్రభుత్వ సహకారం, అధికారుల సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు నాగార్జునాచారి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలిక రద్దు

రాయచోటి, అక్టోబరు 13, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో ఈనెల 14న సోమవారం జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మద్దిరేవుల హరిజనవాడలో వీధి లైట్లు పునరుద్ధరణ

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**



మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె, అప్పలరాజుగారిపల్లె, బిల్డింగ్ మాదిగపల్లె, మాల పల్లె, ఎగువ మాదిగపల్లె, దిగువ హరిజనవాడ, పాత మాదిగపల్లెలల్లో ఆదివారం వీధి లైట్లను మరమ్మతు పనులు, కొత్త లైట్లు వేయడం జరిగిందని సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ పేర్కొన్నారు. గ్రామంలో వీధి లైట్లను సర్పంచ్ చంద్రమ్మ, సెక్రెటరీ రితేశ్వర్ రెడ్డిలు దగ్గరుండి వేయించడం జరిగిందన్నారు. కాలిపోయిన లైట్లు వెలగడంతో గ్రామస్తులు సంతోసం వ్యక్తం చేశారు. సర్పంచ్ చంద్రమ్మ వీధి లైట్ల రిపేరును పర్యవేక్షించారు.

## భక్తులతో కిటకిటలాడిన గంగమ్మ ఆలయం

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసి ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. గంగమ్మ దేవతకి వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయానికి భక్తులు తరలి రావడంతో క్యూ లైన్‌లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు. భక్తులకు తాగునీరు ఇబ్బందులు తప్పలేదు. ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్నపాటి జాతరను తలపించింది. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టు పక్క ప్రాంతాల వారు కాకుండా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆలయ పూజరులు చెల్లు వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### గంగమ్మ ఆలయ ఇఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయ ఇఓగా కె. శ్రీనివాసులు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న మారుతి ప్రసాద్ అల్లాడుపల్లె దేవాలయానికి బదిలీపై వెళ్లడంతో అల్లాడుపల్లె దేవాలయ ఇఓగా పని చేస్తున్న శ్రీనివాసులు అనంతపురం గంగమ్మ దేవత ఆలయానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. గంగమ్మ దేవత ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు లక్కిరెడ్డిపల్లె సర్వసభ్య సభా భవనం మండల సమావేశం జరగనున్నట్లు మండల ఎంపిడిఓ రెడ్డెయ్య తెలిపారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరు కానున్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరి హాజరు కావాలన్నారు.

## అలరించిన దసరా వేడుకలు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**



జగన్మాత నమోస్తుతే... అంటూ దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు శనివారంతో వైభవంగా ముగిసాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం సర్వ మంగళ దేవి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం పంచామృతాభిషేకం, అర్చనలు, హోమాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. దసరా రోజు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 6 గంటల నుండి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరి మహిళలు దీపాలు పట్టుకొని ఊరేగింపుగా బయలుదేరారు. కోలాటం నడుమ బాణసంచా డప్పు వైద్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని పండుగలా నిర్వహించాలని ఆదేశించడం హర్షణీయం

**పులివెందుల, అక్టోబరు 13, ప్రభాతవార్త ః**



రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబరు 17న మహర్షి వాల్మీకి జయంతిని ఒక పండుగలా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం హర్షణీయమని, ఈ నిర్ణయం వాల్మీకులలో ఎంతో ఆనందాన్ని నింపుతోందని వాల్మీకి సంఘం నాయకులు దాసరి చంద్ర మౌళి అన్నారు. పులివెందులలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తున్నాయి.. పోతున్నాయి.. కానీ వాల్మీకుల జీవితాలు మారడం లేదని పేర్కొన్నారు. వాల్మీకులలో ఎంతో మంది ఇంకా అట్టడుగున ఉండి ఎంతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. ఎస్టీలో చేరిస్తే కానీ వాల్మీకుల జీవితాలలో వెలుగులు ఉండవని ఆయన పేర్కొన్నారు. పులివెందులలో కూడా మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఆయన జయంతి సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారని, ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గంలోని వాల్మీకులందరు తరలి రావాలని ఆయన కోరారు.

### శిల్పారామంలో అట్టహాసంగా ముగిసిన దసరా సంబరాలు

**పులివెందుల రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త ః**



పులివెందుల శిల్పారామంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహించిన దసరా సంబరాలు ఆదివారంతో ముగిశాయి. యువరాజా డ్యాన్సింగ్ స్కూల్ చిన్నారులతో కోలాటం, జానపద, సినీ పాటలకు నృత్యం చేసి ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. పరిపాలనాధికారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌లో ఆదివారం సాయంత్రం రాజా కళానిలయం చిన్నారులచే జానపద, సినీ గీతాలకు నృత్యం చేసి ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల నృత్యాలు సందర్శకులను అబ్బుర పరిచాయి. పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రదానంతో అంధులకు చూపు

**పులివెందుల, అక్టోబరు 13, ప్రభాతవార్త ః**

నేత్రదానం చేయడం ద్వారా కళ్లు లేని అంధులకు చూపు ప్రసాదించినవారవుతారని వైద్యురాలు సుగుణమ్మ అన్నారు. పులివెందుల మున్సిపల్ ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ తల్లి చవ్వా వేదామణి ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ సందర్భంగా ఆమె కుమారుడు విజయశేఖర్‌రెడ్డి, కోడలు సునీత, సులోచన, కుమార్తె ప్రమీలమ్మ, అల్లుడు వైఎస్ మనోహర్‌రెడ్డి, మనవళ్లు, మనవరాళ్లు, నేత్రదానానికి అంగీకరించారు. స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ల్యాబ్ టెక్నీషియన్ హరీష్‌లు అక్కడికి చేరుకుని మృతదేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాదులోని అగర్వాల్ నేత్ర నిధికి పంపారు.

– వేంపల్లె ః వేంపల్లె పట్టణంలోని కరణాల వీధికి చెందిన ఈతకట్టు వెంకటలక్షుమ్మ ఆదివారం మృతిచెందారు. దీంతో ఆమె కుమార్తె అంజనాదేవి, అల్లుడు గోపాల్, మనువడు, మనవరాలు నేత్రదానానికి అంగీకరించారు. స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ల్యాబ్ టెక్నీషియన్ హరీష్‌లు అక్కడికి చేరుకుని మృతదేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాదులోని అగర్వాల్ నేత్రనిధికి పంపారు.



## ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

**గాలివీడు, అక్టోబర్ 13(ప్రభాతవార్త):**



మండలంలోని పలు ఆలయాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శరన్నవరాత్రి వేడుకలు చివరి రోజు శనివారం ఘనంగా ముగిశాయి. గుండ్లచెరువు పంచాయతీ పశువులవాండ్లపల్లి సమీపంలో వెలసిన శ్రీ దుర్గామాత అమ్మవారి వేడుకలు అత్యంత వైభవంగా గత పది రోజులుగా అమ్మవారికి వివిధ అలంకరణంలో భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రమోద్‌కుమార్‌స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలతో పాటు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆఖరి రోజు శనివారం నాడు అమ్మవారి లడ్డును బురుజుపల్లికి చెందిన రవీంద్ర రూ. 1,26,000కు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వామి వారి మాస కళ్యాణం నిర్వహించారు. గోపనపల్లి ఇరుగులమ్మ ఆలయంలో రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ దసరా పర్వదినం విశిష్టతను తెలియజేస్తూ ఆది ప్రకృతి స్వరూపిణి అయిన దుర్గాదేవి వివిధ కల్పాలలో నానావిధ దుష్టదనుజుల్ని, వివిధ రూపాలను ధరించి సంహరించి లోకానికి ఆనందాన్ని కలిగించింది. ఇలా ఎక్కడా ఆమెకి అపజయమే లేదు కాబట్టి అపరాజితా అయింది. అపరాజితాదేవి స్వరూపమైన రాజరాజేశ్వరిదేవిని దర్శిస్తే అపజయమే ఉండదని వ్యాఖ్యానించారు. చివరగా జిమ్మిచెట్టు శమీ పూజ నిర్వహించారు.

## నల్లారి కుటుంబ అనుచరులను పరామర్శించిన మాజీ సీఎం కిరణ్



**కలికిరి, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

మండలంలో ఆదివారం నల్లారి కుటుంబ అనుచరులను ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు తానున్నాని భరోసా ఇచ్చారు. మండలంలోని మర్రికుంటపల్లె గ్రామపంచాయతీ పెద్దఎల్లంపల్లెకు చెందిన ఎం.ఆనందరెడ్డి నల్లారికుటుంబానికి వీర విధేయుడు, ముఖ్య అనుచరుడు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల బెంగులూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకొని ఎల్లంపల్లెలోని తమ స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నాడు. అదే విధంగా మేడికుర్తి పంచాయతీ పసలవాండ్లపల్లెకు చెందిన రాజారెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. ఆయన నల్లారి కుటుంబ ముఖ్య అనుచరుడు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఆయన కుమారుడు నల్లారి నిఖిలేష్‌రెడ్డిలు ఆదివారం వారి ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీరి కుటుంబాలకు తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం ముఖ్య అనుచరుడు పల్లవోలి రెడ్డప్పరెడ్డి, మాజీ ఎంపీపీ నల్లారి ఆనంద్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గం బీజేపీ నాయకులు నరేంద్రకుమార్‌రెడ్డి, బీజేపీ యువ నాయకులు పురుషోత్తం, మాజీ సీఎం వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే పల్లెపండగ కార్యక్రమం

**కలికిరి, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



కలికిరి మండలంలో ఈ నెల 14 నుంచి జరగనున్న పల్లె పండగ కార్యక్రమాన్ని మండలంలోని పంచాయతీలలోని స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, సచివాలయ సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తిరాజు పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు కావడం ఆ పనులకు నిధులు కూడా రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో ఆ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో భూమి పూజ చేసి కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. మండలంలో జరిగే అభివృద్ధి పనుల భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పల్లె పండగ కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమాలను మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## ముస్లింల శాంతియుత నిరసన ర్యాలీ విజయవంతం



**కలికిరి, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

మండలంలో మహ్మద్‌ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నరసింగ నందన్‌ను కఠినంగా శిక్షించాలని ఆదివారం కలికిరలో ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య కలికిరి ఆర్టీసీ బస్టాండు నుంచి కలికిరి క్రాస్‌రోడ్డు వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించి 4రోడ్ల కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. మహ్మద్ ప్రవక్తపై నరసింగనందన్ అనుచిత వ్యాక్యలు చేయడం మంచిది కాదని అతన్ని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జమియత్ ఉల్మా ఏ హింద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్తఫా హజరత్ పలువురు ముస్లిం పెద్దలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తమ పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో శాంతియుత నిరసన ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది.

## వెల్లాల పుణ్యక్షేత్రంలో దశరాఉత్సవం

**రాజుపాళెం, అక్టోబరు 13, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో దశరాఉత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. శ్రీసంజీవరాయస్వామి, శ్రీచెన్నకేశవస్వామి, శ్రీభీమలింగేశ్వరరస్వామి ఆలయాలలో ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ ప్రత్యేకఅలంకరణలో ఊరేగింపు వాహనంలో శమీదర్శనంనకు వెళ్లిన వేళ పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేదపండితులు శమీదర్శనం వేళ విశేషపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జియల్ నారాయణరెడ్డి, సుంకుగారి రామసుబ్బారెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు దశరా పండుగను సాంప్రదాయబద్ధగా ఘనంగా శనివారంజరుపుకున్నారు. తొమ్మిదిరోజులు నవరాత్రులు దేవిఅమ్మవారును పూజించి పదవరోజు దశరాపండుగను భక్తిశ్రద్ధలతో చిన్నపెద్ద ఎంతోసంబరంగా జరుపుకునారు.



## విద్యాప్రధాత సేతుకు ఘన సన్మానం

### విజయభారతి స్కూల్‌లో వైభవంగా పూజలు



సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

పట్టణంలో విద్యాప్రధాతగా పేరుపొందిన విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతును ఘనంగా సన్మానించారు. ఆదివారం విజయభారతి హైస్కూల్‌లో శ్రీనివాస కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయాన్నే పలువురు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి, కువైట్ మాదవరెడ్డి, సాయి శేఖర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నరేంద్ర, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, బివైఎస్ అధ్యక్షులు పునిత్, బిజెపి భర్నేపల్లి రవికుమార్, ఎల్లంపల్లి ప్రశాంత్, పట్టణంలోని పలువురు పాఠశాలలు, కళాశాలలకు చెందిన కరస్పాండెంట్లు సేతును ఘనంగా సన్మానించారు. శ్రీనివాస కళ్యాణోత్సవ పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిప్పిలి యువ నాయకులు పసుపులేటి శశికుమార్, టీచర్ మోహన్‌రెడ్డి, సిద్దార్థ వెంకటరెడ్డి, సతీష్, ప్రెస్‌క్లబ్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకొన్న నాయకులు



సర్పంచ్ చలపతి, కనుగొండ మద్దిరెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

**మదనపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

పట్టణంలోని సొసైటి కాలనీ నందు ఏర్పాటు చేసిన దుర్గామాత ప్రతిమను తంబళ్ళపల్లె మల్లయ్యకొండ మాజీ ఛైర్మెన్ కనుగొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు దర్శించుకొన్నారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు దుర్గామాత ప్రతిమ వద్ద పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల్లో పసుపులేటి చలపతి, తంబల్‌లపల్లె మల్లయ్యకొండ మాజీ ఛైర్మెన్ కనుగొండ మద్దిరెడ్డి, బోర్‌వెల్ సుధాకర్‌లను శాలువాకప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచినందుకే దసరా ఉండగ జరనుపుకుంటారన్నారు. దేశవ్యాప్తంగా ఈ పండుగ ప్రత్యేకంగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని వారు ఆకాక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో బివైఎస్ నాయకులు పునీత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభిమానం మరువరానిది



**రైల్వేకోడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

పట్టణంలోని ఆర్యవైశ్యులు చూపిస్తున్న అభిమానం మరువరానిదని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు అన్నారు. శనివారం రాత్రి శరన్నవరాత్రుల సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి దంపతులను ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్క సాయి వికాస్ రెడ్డిలు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఉంటారని వారి అభిమానం మరువరానిదన్నారు. ముఖ్యంగా గత ఎన్నికలలో ఆర్యవైశ్యులు ఇచ్చిన మాట ప్రకారం తెలియజేశారని ఉమ్మడి జనసేనకు సంపూర్ణ మద్దతు తెలిపి తమ అభ్యర్థిని ఘనంగా గెలిపించారన్నారు. అమ్మవారి శాలలో సన్మానం నిర్వహించడం పూర్వజన్మల శుక్రుతమని అన్నారు. ప్రతి కుటుంబానికి విదేయతగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోముక్కా రూపానంద రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కొప్పరపు నరసింహులు, కలపాటి వెంకటేష్ శ్రీధర్, పెడబల్లె సుందర్ రావు, శరత్‌తో పాటు ప్రముఖ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్యులు రూపానందరెడ్డి దంపతులను పూలమాలలతోనూ శాలువాలతోను ఘనంగా సన్మానించారు.

## ప్రతిభ అవార్డుకు ఎంపిక

**వేంపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త ః**



ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డుకు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ అధ్యాపకుడు విరూపాక్షి ప్రభాకర్ ఎంపికయ్యారు. గత 8ఏళ్ల నుండి ఈయన కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. తన విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ, పేద, మధ్య తరగతి విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించారు. ఈ అవార్డు రావడం గర్వకారణంగా ఉందని, ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అలాగే సహచర అధ్యాపక బృందం, ట్రిపుల్‌ఐటీ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈనెల 20న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అవార్డు ప్రదానం చేయనున్నారు.

## వేంపల్లెలో ముగిసిన దసరా సంబరాలు

**వేంపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త ః**



వేంపల్లెలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో శనివారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి బంగారు చీరలో దర్శనమిచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వాసవి కల్యాణ మండపం ఆవరణలో శమీ దర్శనం నిర్వహించారు. రాత్రి అమ్మవారు విజయలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఆదివారం పాన్పుసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల దొంగకు దేహశుద్ధి

**రాజంపేట, అక్టోబర్ 13, ప్రభాతవవార్త :**



ఎంతో కాలం నుంచి చిన్నపిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చి పిల్లలను అపహరించుకుపోయో పిల్లల దొంగకు శనివారం రాజంపేట పట్టణంలో ప్రజలు దేహశుద్ధి చేశారు. పట్టణంలోని కొలిమి వీధిలో ఆడుకుంటున్న చిన్న పిల్లలను దొంగలించేందుకు ప్రయత్నించిన ఈ దొంగను స్థానికులు పనిగట్టి పట్టుకున్నారు. ఈయనకు పాత బస్టాండు లోని మారెమ్మ గుడి దగ్గర ప్రజలు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఇతన్ని పట్టణ పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

## అమ్మవారి ఊరేగింపులో అపశృతి

### - ఐదు మందికి కరెంటు షాక్ - ఒకరు మృతి.. నలుగురికి గాయాలు





**కడప క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

నగరం బెల్లంమండివీధిలో శనివారం రాత్రి దుర్ఘటన చోటు చేసుకుంది. దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి అమ్మవారి ఊరేగింపులో అపశృతి చోటు చేసుకుంది. అమ్మవారి ఊరేగింపు సందర్భంగా తగ్గులో ఉన్న విద్యుత్తు వైర్లను కర్రలతో పైకి లేపే ప్రయత్నంలో ఎద్దుల బండికి తగులుకుంది. ఐదు మందికి షాక్ కొట్టడంతో పాటు ఎద్దు మృతితో పాటు గుట్ట గంగనపల్లికి చెందిన మేకల రామయ్య(48) మృతి చెందాడు. ఈయన కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆయన అయ్యప్ప మాల ధారణ చేసుకున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఆయన గడ్డి బజార్‌లోని బాలాజీ దేవాలయంలో అమ్మవారు ఊరేగింపఉలో లైటింగ్ పనులు చేస్తుండేవాడు. వీరితో పాటు పుష్పగిరి ప్రాంతానికి చెందిన వెంకటరమణ, శ్రీనివాసులు, బెల్లంమండి వీధికి చెందిన రంగరాజ్ కుమార్‌లతో పాటు మరో ఒరెండున్న సంవత్సరాల బాలునికి గాయాలయ్యాయి. బాలుడు మాత్రం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రామయ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలలీసులు తెలిపారు.

## భూగర్బ జలాన్ని కాపండండి

**పెనగలూరు, అక్టోబర్ 13, ప్రభాతవవార్త :**



మండలంలోని నరసింగరాజ పురం గ్రామానికి సంబంధించిన ప్రజలు తమ గ్రామం గుండా ప్రవహించే ఏటిలో అక్రమ ఇసుకాసురులు ఎక్కువగా ఇసుక ఎత్తడం వలన మరియు ఎన్ఆర్ పురం ఇసుక క్వారీ పెట్టడం వలన అక్కడ భూగర్బ జలాలు అడుగండిపోయి ప్రజలు త్రాగడానికి నీళ్ల లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. అంతే గాకుండా అక్కడ ఇసుక క్వారీ ఏర్పాటు చేస్తే చెయ్యేరు నది సమీపంలో గల భూముల్లోని నీరు ఇంకిపోయి పంటలు పండక కరువు వచ్చే అవకాశం ఉందిన కూడా ప్రజలు వాపోతున్నారు. కావునా అధికారులు అక్రమ ఇసకాసురల మీద ఓ కన్నేసి ఇసక ఎత్తకుండా మరియు క్వారీ కి అనుమతి ఇవ్వకుండా గ్రామ ప్రజలను కాపాడాలని గ్రామస్థులు తెలుపుతున్నారు.

## వైభవంగా శ్రీ విజయలక్ష్మీ దేవి గ్రామోత్సవం

**చెన్నూరు, అక్టోబర్ 13, ప్రభాతవవార్త :**



శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో దసరా పర్వదినం కావడంతో పదవ రోజు శనివారం శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు శ్రీ విజయలక్ష్మీ దేవి అలంకారంతో కొలువుదీరగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు శ్రీ విజయలక్ష్మీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ రాలింగ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటి నార్వాహకులు భక్తులు మధ్యాహ్నం శివాలయం దగ్గర నుంచి అమ్మవారి శమీ దర్శనం నార్వహించారు. మంగళ వాయిద్యాలతో అక్కడ నుండి అమ్మవారిని ఊరేగింపుగా చౌడేశ్వరి దేవి ఆలయం వరకు తీసుకు వచ్చారు. రాత్రి 10గంటల నుంచి అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. చెక్కభజనలు కోలాటాలు, కడప బోనములు గొడుగులు ప్రభావాలు రంగు రంగుల బాణా సంచా పేలుస్తూ విచిత్ర వేషదారణలతో ఊరేగింపు జరిగినది. ఈ ఊరేగింపు మండల కేంద్రంలో ప్రధాన పురవీధుల గుండా నిర్వహించారు. ఆదివారం 11 గంటల వరకు అమ్మవారి ఊరేగింపు కొనసాగింది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ విజయ లక్ష్మీ దేవి అలంకారంతో దర్శనం ఇవ్వగా రాత్రి 10గంటలకు అమ్మవవారు పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. చెన్నూరులో జరిగే దసరా నవరాత్రులు చూసేందుకు మండలం నుంచి కాకుండా ఇతర మండలాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దసరా ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ పురుషోత్తం రాజు భారీగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## వైభవంగా దసరా వేడుకలు

### పలు ఆలయాల్లో అమ్మవారికి పూజలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

నవరాత్రుల సందర్భంగా శనివారం దసరా పండగ పట్టణంలో వైభవంగా జరిగింది. శ్రీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో జరిగిన అమ్మవారి పూజలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిధిగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయకమిటీ ఛైర్మెన్ ఒంప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. అదే విధంగా చౌడేశ్వరిదేవి ఆలయంలో జరిగిన అమ్మవారి దసరా వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మెన్ పురాణం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో దుర్గాదేవికి విశేష పూజలు చేశారు. శ్రీవారినగర్‌లోని బోయకొండ గంగమ్మ ఆలయంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మడికయ్యల శివాలయంలో కూడా దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు.

## కురబ సంఘ విద్యార్థులకు ఘన సన్మానం

**మదనపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

పట్టణంలోని సంఘం పంక్షన్‌హాలులో విద్యలో ఉన్నత మార్కులు సాధించిన కురబ కులస్థులకు చెందిన విద్యార్థులను ఆదివారం ఘనంగా సన్మానించారు. మదనపల్లె డివిజన్ కమిటి ఆధ్వర్యంలో విద్యలో మెరిట్ మార్కులు సాధించిన కురబ సంఘ విద్యార్థులను ప్రోత్సహించే బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇన్‌కంట్యాక్స్ అధికారి యాదగిరి మాట్లాడారు. కురబ సామాజిక వర్గం నుంచి చదువుకొన్నవారు తక్కువుగా ఉండడంతో వెనుకుబాటు తనంగా సమాజంలో మిగిలిపోయారన్నారు. ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం వచ్చి చదువుపై మక్కువ పెరగడంతో ఇటీవల కొందరు అధిక మార్కులు సాధించారన్నారు. బలమైన పునాదితోనే లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. విద్యార్థులు తమ విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పోర్స్ రిటైర్డు గ్రూపుక్యాప్టన్ పరందామయ్య గౌడ్, దండు రామాంజులు, డాక్టర్ ఆర్.వెంకట్రామయ్య, వై.హరికుమార్, ఆర్ కె.శ్రీనివాసులు, రమేష్, రెడ్డప్ప, రుద్రయ్య, మల్లయ్య, గుడే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# ఘనంగా ముగిసిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

-శమీ దర్శనంలో అమ్మవారి వెంట భక్తులు -గ్రామోత్సవంలో విజయలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం





**మైదుకూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
మైదుకూరు దసరా నవరాత్రుల మహోత్సవంలో భాగంగా శనివారం మధ్యాహ్నాం శమీ దర్శనంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. సాయంత్రం విజయలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తూ రాత్రి 12 గంటల అనంతరం గ్రామ గ్రామోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మిరిమెట్లు గొలిపే బాణసంచాలతో అబ్బురపరిచారు, క్షేత్ర కళా వైద్య బృందం వారిచే కేరళ బ్యాండ్ భక్తులను ఆకట్టుకుంది, చెక్కభజన కార్యక్రమాలు అందర్నీ అలరించాయి, ఆదివారం వసంతోత్సవం కార్యక్రమంలో ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు యువత కేరింతలతో మైదుకూరు పురవీధుల్లో వసంతోత్సవాలు చల్లుకుంటూ రహదారుల వెంట పండుగ వాతావరణంలో కేరింతలతో అందరినీ ఆకట్టుకున్నారు. మహిళలు అమ్మవారిని వసంతోత్సవంలో పల్లకి మోస్తూ అమ్మవారి వెంట మహిళలు కుంకుమ చల్లకుంటూ ఆనందోత్సవాల మధ్య పట్టణ ప్రజలు, ఆర్యవైశ్యులు అమ్మవారికి కాయ కర్పూరం అందిస్తూ భక్తిశ్రద్దలతో అమ్మవారి దర్శించుకోవడం జరిగింది. అమ్మవారి శరన్నవరాత్రుల పండగ ఆర్యవైశ్య సభ్యుల ఐక్యత చాటుకుంటూ గురువారం 3-10-2024 మొదలుకొని విజయదశమి రోజు వరకు ఎంతో భక్తి శ్రద్దలతో అమ్మవారిని అలంకరణలో పూజా కార్యక్రమాలు విజయవంతంగా పెద్ద పండుగ వాతావరణంలో ఆర్యవైశ్యుల భక్తి భావనతో మైదుకూరు దసరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ పాలకవర్గం సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్త అధ్యక్షులు, ఏల్చూరి వెంకట నరసింహారావు ఉపాధ్యక్షులు, దరిశవరహాలు గారి సునీల్ కుమార్ ప్రధాన కార్యదర్శి, కటకం వెంకటసుబ్బయ్య కోశాధికారి, జొన్నలగడ్డ శ్రీ రాములు, మల్లిపెద్దు హరినాథ్, కోటా సంజీవ్ కుమార్, పబ్బతి వేణుగోపాల్, శికాకొల్లు గోపాలకృష్ణ, గుండా ఆనంద్ కుమార్, యల్లనూరు శివ చక్రవర్తి, పేరూరు రామాజంనేయులు, నాగేళ్ల శేషబాబు, అయ్యప్ప శెట్టి సురేంద్ర. ఇమ్మడి శెట్టి సతీష్ బాబు, మలేపాటి మహేష్ బాబు, దరిశ కళ్యాణ్, తదితరులు కార్యక్రమంలో పాల్గొని దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు విజయవంతం చేశారు.

## పెన్నమ్మ ఒడిలోకి దుర్గమ్మ తల్లి..

- పుత్త బాబు ఆధ్వర్యంలో కొనసాగిన దేవి నవరాత్రులు



**సిద్దవటం, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత 10 రోజులుగా వివిధ వేషధారణలతో ప్రత్యేక పూజలు అందుకున్న సిద్దవటం మండలం ఉప్పరపల్లి గ్రామం సాయినగర్‌లో కొలువు దీరిన శ్రీ విజయ దుర్గదేవి అమ్మవారు ఆదివారం పెన్నమ్మ ఒడిలోకి విజయ దుర్గాదేవి అంతరించిపోతున్న సంప్రదాయాలను చాటి చెబుతూ తెలుగు సంప్రదాయాల సంస్కృతి ఉట్టి పడేలలా ప్రత్యేక కోలాటాలతో గ్రామంలో పురవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా జరిగింది. గత ఆరు సంవత్సరాలుగా శ్రీ భద్రకాళి భావనారాయణ స్వామి ఆలయంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామంలో ఎటు చూసినా బంధుమిత్రులతో ఆడబిడ్డలతో గ్రామంలో జనసందోహంతో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఉప్పరపల్లి గ్రామం సాయినగర్‌లో ఉన్న శ్రీమతి శ్రీ రామభద్రయ్య కుమారులు పుత్త బాబు, నాగభూషణం వచ్చిన భక్తులకు అన్నప్రసాదం సమంర్పించారు. పీఆర్‌బీ హ్యాండ్లూమ్ అధినేత పుత్త బాబు మాట్లాడుతూ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో విజయదుర్గాదేవి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోజు వివిధ వేషధారణల అలంకరణలతో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఘనంగా ఏర్పాటు చేశామని ముగింపు సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాల మధ్య పాత మాధవరం పెన్నానదిలో నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని ఈ ఉత్సవాల్లో సహకరించిన భక్తులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో నాయకత్వాన్ని బలపరుచుకోండి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



**మదనపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో నాయకత్వాన్ని బలపరుచుకోవాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసం వద్ద రామసముద్రం మండలానికి చెందిన టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ గ్రామాల్లో ఉన్న సమస్యలను, ప్రజల సమస్యలను గుర్తించి మీ ద్వారా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి చర్యలు తీసుకొంటానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసంక్షేమం కోసం కృషిచేయాలన్నారు. నాయకుల ద్వారా వచ్చే ప్రజాసమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి కూడా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో 18నుంచి పల్లెపండగ కార్యక్రమం ద్వారా జాతీయ గ్రామీణ హామి పథకం ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముందుగా గుర్తించిన పనుల నిర్మాణాలకు భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజా అవసరాల మేరకు సిసిరోడ్లు, డ్రైనేజ్‌లు, కల్వర్టు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, జనసేన దారం అనిత, మోడెం సిద్దప్ప, సంఘం శ్రీనివాసులు, విజయగౌడు, జేసిబి వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు

శమీ దర్శణ గ్రామోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**రాజంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
శరన్నవ రాత్రి ముగింపు వేడుకలు రాజంపేట పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. విజయదశమి రోజు అమ్మవారి శాలలో వాసవీమాతను చందనం అలంకారంలో బంగారు, వజ్ర వైఢ్యాలతో అలంకరించారు. సాయంత్రం జమ్మి చెట్టు పూజకు పారు వేటుకు అమ్మవారు తరలివచ్చే సంధర్భంగా బాణాలతో వాసవీ మాత భక్తులకు దర్శణం ఇచ్చారు. పాత బస్టాండ్‌లో జమ్మి చెట్టు పూజ అనంతరం పాత బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో గంట పాటు నిరాఘాతంగా బాణాసంచా పేల్చారు. రాత్రి వేళ పట్టపగలుగా మారింది. రాకెట్లు, తారా జువ్వలు నింగిని అంటి కోట్లాది నక్షత్రాలు అకాశంలో కనిపించినట్లుగా కళ్లు మిరిమిట్లు కొలిపేలా పేల్చారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు బాణాసంచా చూస్తు సంతోషంతో కేరింతలు కొట్టారు. బాణాసంచాలు నాగు పాము బుసలు కొట్టే విధంగా చెట్లు గాలికి ఊగేలాగా రాకెట్లు నింగిని అంటే లాగా బాణాసంచా పేల్చారు. అమ్మవారి ఊరేగింపు ముందు సప్త స్వర డీజే సౌండ్ యువతను ఉర్రూతలూగించింది. పెద్ద ఎత్తున యువత డీజే వాహాణం ముందు డ్యాన్స్‌లతో మైమరిచి పోయి సన్మయంతో స్టెప్పులు వేశాశు. శనివారం రాత్రి రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు వాసవీమాత దర్శణం ఇచ్చారు. మరో వైపు వీర చౌడేశ్వరి ఆలయం ఆధ్వర్యంలో జరిగిన గ్రామోత్సవం భక్తితో సన్మయత్వంతో జోతులతో నాట్యం చేస్తూ మరోవైపు భక్తి పాటలు, జానపద గేయాలతో అడుగు వేస్తూ సాగిన ఊరేగింపు భక్తి భావాన్ని పెంపొందించింది. ఆదివారం ఉదయం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వసంతోత్సవం ఘనంగా సాగింది. ఆర్యవైశ్య యువకులు అమ్మవారి ఊరేగింపులో వసంతాలు చల్లుకుంటూ పాల్గొన్నారు. 10రోజుల పాటు పండుగ శోభను రాజంపేటకు వచ్చిన దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి.







## వైభవంగా దసరా ఉత్సవాలు

**ముద్దనూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
ముద్దనూరు టౌన్‌లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు విజయదశమి పండుగను పురస్కరించుకొని శనివారం రోజు అమ్మవారిని విజయలక్ష్మి దేవి అలంకారంలో అలంకరించారు. అనంతరం రాత్రి అమ్మవారిని శమీ దర్శనానికి తీసుకెళ్లి, అనంతరం పట్టణంలోని పురవీధుల్లో గ్రామోత్సవంగా ఊరేగించారు. అనంతరం దసరా కమిటి సభ్యులు ఏర్పాటుచేసిన కోలాటం, భరతనాట్యము, బాణాసంచా పేలుళ్లు భక్తులను అలరించాయి. ఆదివారం నాడు అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో తిప్పుతూ వసంతోత్సవం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి రంగులు చల్లుకుంటూ మేళ తాళాల మధ్యన ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.





## సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో...



**బద్వేల్ అర్బన్ , అక్టోబర్13, ప్రభాతవవార్త :**
మండల కేంద్రంలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో స్వామి వారికి ఘనంగా పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ మాజీ శాసన సభ్యులు విజయమ్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఈమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈమెకు తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యం రెండవ బాల్యం పుస్తకావిష్కరణ



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరులో విజయదశమి నాడు ఉదయం 11 గంటలకు జరిగింది. ఇందులో పుస్తక రచయిత ఏపీ అసెంబ్లీ ఓఎస్డీ డాక్టర్ ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగి ప్రొద్దుటూరు వాస్తవ్యుడు మరియు ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఒంటరితనం శాపమని వృధ్ధులకు అండగా నిలిచేందుకు ఒక హెల్ప్ లైన్ అవసరం అని వృధ్ధులకు, ఆశ్రమాలకు ప్రభుత్వం నిర్మించాలని వృధ్ధాప్యంలో ఆరోగ్యంగా ఉండటం ఎంత అవసరమో మనమందరం వారికి అండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ కేజె రఘురామిరెడ్డి, ఎన్.ఈశ్వర్ రెడ్డి, పెన్షన్ అసోసియేషన్ అడ్వైజర్ ఏం.రామ సుబ్బారెడ్డి, మరియు వి.సుధాకర్, బి.పెంచలయ్య, జి.రెడ్డిన్న, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం గుంతలమయం

**ముద్దనూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
ముద్దనూరు టౌన్‌లోని ఆర్టీసి బస్టాండ్ నందు గత కొంతకాలంగా గుంతలు ఏర్పడ్డాయి. కొద్దిపాటి వర్షానికి గుంతలలో నీళ్లు నిలబడి వాహణాలకు మరియు ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని గుంతలకు మట్టిని తోలి నీరు నిలబడకుండా చేయాలని ప్రయాణీకులు, వాహణదారులు కోరుకుంటున్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**సంబేపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోనే అడవి కంపల్లి వెంకటేశ్వర స్వామి గుడిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. వేద పండితులు వేద మంత్రాలతో అమ్మవారి శాలువా పూలమాలలతో మంత్రి మండిపల్లిని మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చన స్కూలు కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి, శివారెడ్డి, సుబ్బరాజు, చిన్నప్ప నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా వాసవిమాత గ్రామోత్సవం

-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు - అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**
దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ , ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్‌బాబు, వైభవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కమిటి సభ్యుల ఆద్వర్యంలో వివిధ రకాల ప్రత్యేక పూజలు తెల్లవారుజామునుంచే వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు. అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి గ్రామోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామోత్సవం వెంట వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో పలువురు భక్తులు వాసవిమాత అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. సాయంకాలం వాసవిమాత వసంతోత్సవంలో, గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం కులమతాలకు అతీతంగా భారీ స్థాయిలో వాసవిమాత అమ్మవారిని భక్తి,శ్రద్ధలతో దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సంఘం, మహిళా మండలి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లతో పాటు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొందిన పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు

| అన్నమయ్య జిల్లా | కడప జిల్లా |
| --- | --- |
| వీరబల్లి, | ప్రొద్దుటూరుక్రైం, |
| పుల్లంపేట, | మైలవరం, |
| రాయచోటి అర్బన్, | కమలాపురం |
| బి.కొత్తకోట, | మైదుకూరు రూరల్, |
| బి.టిఎం., | కలసపాడు, |
| వాయల్పాడు, | ఖాజీపేట, |
| కలకడ | పోరుమామిళ్ల, |
| | జమ్మలమడుగు రూరల్ |

మీ పూర్తి బయోడేటాతో
14వ తేది సోమవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086

### ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి చేతుల మీదుగా

# ఎంసీ ఫర్నిచర్ అండ్ ఇంటిరియల్ షాపు ప్రారంభోత్సవం







**బద్వేలు అర్బన్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):**
ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డు హోండా షోరూం ఎదురుగా శనివారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బద్వేలు పట్టణానికి చెందిన ఎంసీ ఫర్నిచర్ మదళ్లపల్లె సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంసీఫర్నీచర్ అండ్ ఇంటిరియల్స్ నూతన షాపును ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు, బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బుశెట్టి రామ్మోహన్‌రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుశెట్టి రామ్మోహన్‌రావుకు ఎంసీ ఫర్నిచర్ అండ్ ఇంటిరియల్ షాపు అధినేత మదళ్లపల్లె సునీల్‌కుమార్ సాదరంగా పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన షాపును ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్‌రావు చేతుల మీదుగా ప్రారంభించారు. నూతన షాపును పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడపజిల్లాలో ఎక్కడా లేనివిధంగా ప్రొద్దుటూరు పట్టణంలో ఎంసీ ఫర్నిచర్ అండ్ ఇంటిరియల్ షాపులో ఇంటికి మరియు ఇంటిలోనికి కావలసిన అన్ని రకాల ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గతంలో సరైన ఇంటిరియల్ సామాను కాని, ఫర్నిచర్ కానీ కావాలంటే హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు లాంటి ప్రాంతాలకు వెళ్లితెచ్చుకోవాల్సి వచ్చేదని, అయితే ప్రొద్దుటూరుకు అనుకూలంగా అన్ని విధాలా అవసరమైన గృహోపకరణాలను ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు. అనంతరం షాపుకు సంబంధించిన బెలూన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎఫ్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కె. రవికుమార్, నాగార్జున యాదవ్, బద్వేలు బార్ అసోసియేషన్ అద్యక్షులు బ్రహ్మానందరెడ్డి, సీనియర్ అడ్వకేట్ ఎలిచర్ల చంద్ర ఓబుళరెడ్డి, పత్తి నాగేంద్రప్రసాద్, ఇరిగేషన్ శాఖ ఏఈ అశోక్‌కుమార్‌రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ వాకమళ్ల నారాయణరెడ్డి, రవిచంద్రారెడ్డి, బచ్చల శ్రీధర్, తుమ్మలపెంట సురేష్‌బాబు, తులసి వెంకటశివనారాయణ, రమణ, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, కాంట్రాక్టర్ ఈగ సుబ్బారెడ్డి, పత్తి రాఘవేంద్ర, డాక్టర్ మదుళ్లపల్లె కిరణ్‌కుమార్, సతీమణి సరితతో పాటు పలువురికి ఎంసీ ఫర్నిచర్ ఇంటీరియల్ షాపు ఓనర్ మదళ్లపల్లె సునీల్‌కుమార్ చందన తాంబూలాలు అందజేసి షాపు అభివృద్ధికి సహకరించాలని కోరారు.